## క్లుప్తంగా

### జూదాలకు పాల్పడితే చర్యలే



శంఖవరంలో పాత నేరస్తులను హెచ్చరిస్తున్న తహసీల్దార్ పోతురాజు

**శంఖవరం:** సంక్రాంతి పండగ సందర్భంగా గ్రామాల్లో అసాంఘిక కార్యకలపాలు చేపడితే చర్యలు తప్పవని తహసీల్దార్ పోతురాజు, అన్నవరం ఎస్సై హరిబాబు హెచ్చరించారు. అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఉన్న పాత నేరస్తులను తహసీల్దార్ ఎదుట పోలీసులు హాజరుపరిచారు. గుండాట, పేకాట, కోడిపందాలు, సారా అమ్మకాలు తదితర కార్యకలపాలు చేపట్టితే చట్టపరంగా కేసులు నమోదు చేస్తామన్నారు. మద్యం సేవించి అల్లర్లకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని పాత నేరస్తులను హెచ్చరించారు. సంక్రాతిని కుటుంబ సభ్యులతో సక్రమంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై సత్యనారాయణ, బి.రేవతి తదితరులు పాల్గొన్నారు.

### కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు



బూరుగుపూడిలో హెచ్చరిక బోర్డులను ప్రదర్శిస్తున్న అధికారులు

**కిర్లంపూడి:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామాల్లో కోడి పందాలు, జూదాలు నిర్వహిచేస్తే కఠిన చర్యలు తప్పవని జగ్గంపేట సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ హెచ్చరించారు. తహసీల్దార్ జె.చిరంజీవితో కలిసి మండలంలోని గోనేడ, తామరాడ, కృష్ణవరం, వేలంక, గెద్దనాపల్లి, కిర్లంపూడి, భూపాలపట్నం, ఎస్ తిమ్మాపురం గ్రామాల్లో కోడి పందాలు, జూదాలు నిర్వహించే ప్రదేశాలను బుధవారం పరిశీలించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. వారితో పోలీస్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

### నేడు విగ్రహావిష్కరణ

**తుని రూరల్:** వెలమ కొత్తూరులో తాండ్రపాపారాయుడు విగ్రహాన్ని గురువారం ఆవిష్కరిస్తున్నట్టు గ్రామ కమిటీ సభ్యులు బుధవారం తెలిపారు. ఉదయం పది గంటలకు బొబ్బిలి శాసన సభ్యులు, బొబ్బిలి రాజు వంశీయులు ఆర్‌వీఎస్‌కేకే రంగారావు (బేబినాయన) తాండ్రపాపారాయుడు విగ్రహాన్ని ఆవిష్కరిస్తారన్నారు.

### విగ్రహ దాతకు సత్కారం

**జగ్గంపేట:** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సమీపంలో ఏర్పాటు చేసిన సావిత్రీబాయి పూలే విగ్రహ దాత, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మల వెంకట సత్య రంగారావును బుధవారం ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### గంగిరెద్దుల వారికి సన్మానం



లింగంపర్తిలో గంగిరెద్దుల వారిని సన్మానిస్తున్న గ్రామ పెద్దలు

**ఏలేశ్వరం:** లంగంపర్తి గ్రామంలో బుధవారం గంగిరెద్దుల వారిని ఘనంగా సన్మానించారు. ఆధ్యాత్మిక ప్రసనకర్త ఆలమూరి సుబ్బారావు ఆధ్వర్యంలో స్థానిక నంది సెంటర్‌లో గంగిరెద్దులు ఆడించే రాజు, చక్రి, యర్రయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ గంగిరెద్దుల ద్వారా హిందూ సంప్రదాయాలను కొనసాగిస్తున్న వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉదతల రమణారావు, గవరసాని పెద్ద కాపు, మంగమ్మ, కొండయ్య, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

### మామిడి పూత సంరక్షణకు చర్యలు



మామిడి పూతను పరిశీలిస్తున్న ఉద్యానవన అధికారి శ్రీవల్లీ

**ఏలేశ్వరం:** మామిడిపూత సంరక్షణకు చర్యలు తీసుకోవాలని మండల ఉద్యానశాఖ అధికారి ఏ శ్రీవల్లీ సూచించారు. ఏలేశ్వరం పట్టణంలో బుధవారం మామిడి తోటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూ మొగ్గ దశ నుంచి, పిందె దశ, కాయ కోత వరకు పలు రసాయనాలు పిచికారీ చేయాలన్నారు. పూమొగ్గ దశలో తేనె మంచు పురుగు, పేను బంక, మసి తెగుళ్లు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ దశలో క్లోరీపైరీపాస్ రెండు 2 మిల్లీ లీటర్ల నీరు, వేప నూనె నీటిలో తగిన మోతాదులో కలిపి పిచికారీ చేయాలన్నారు. మరిన్ని వివరాలకు తమను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# పల్లెల్లో దుర్గంధం

- పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలు
- రాజకీయ కారణాల వల్ల దుస్థితి
- ఇబ్బంది పడుతున్న ప్రజలు



తేటగుంట గ్రామం ముఖద్వారం వెంబడి పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలు

**తుని రూరల్:** అధికార సందిగ్ధత నెలకొనడంతో గ్రామాల్లో చెత్త, ఇతర వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. స్థానిక సంస్థలలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ఒక పార్టీకి చెందిన వారు ఉండగా రాష్ట్రంలో మరోక పార్టీ అధికారంలో చెలాయిస్తుంది. దీంతో స్థానిక ప్రజాప్రతినిధులను స్వచ్ఛంగా అభివృద్ధి, పారిశుధ్య పనులు చేయనీయకుండ అధికార పార్టీకి చెందిన స్థానిక నాయకులు తామే చేయాలని, తమకు తెలియకుండ ఏ పని జరగకూడదంటూ అనాధికారికంగా హుకుం జారీ చేస్తుండడంతో ఈ పరిస్థితి నెలకొంది. చేసిన పనులకు బిల్లులు చేయరేమోనని స్థానిక ప్రజా ప్రతి

**నిధులు ఆందోళన చెందుతుండగా పెట్టుబడి తామేందుకు పెట్టాలంటూ అధికార పార్టీ నాయకులు భీష్మించుతున్నారు.** దీంతో ప్రధానంగా గ్రామాల్లో పారిశుధ్య పనులు పూర్తిస్థాయిలో జరగడంలేదు. అరకొరగా చేస్తూ కాలాన్ని నెట్టుకువస్తున్నారు. ఇద్దరి మధ్యలో సచివాలయ అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సంక్రాంతి పర్వదినాలు దగ్గర పడడంతో గ్రామాలకు వచ్చే బంధువులు, అల్లుళ్లకు గ్రామ ముఖద్వారాలలో స్వాగతం పలుకుతున్నట్టు అపారిశుధ్యం దర్శనమిస్తుంది. ఈ పరిస్థితి వల్లూరు, తేటగుంట, తదితర గ్రామాల్లో నెలకొంది. ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్త, ఇతర వ్యర్థాలను తొలగించాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు.

**రహదారి చెంతనే చెత్త**

**ఏలేశ్వరం:** నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారి చెంతనే చెత్త పేరుకుపోవడంతో పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెత్తతో పాటు దుర్గంధం వెదజల్లడంతో రాకపోకలు సాగించేందుకు ఇబ్బంది పడుతున్నారు. ఈ రహదారి మీదుగా తిరుమాలి గ్రామస్తులతో పాటు జగనన్న కాలనీ వాసులు, సమీప ఆయకట్టు రైతులు రాకపోకలు సాగిస్తున్నారు. స్థానిక కప్పలచెరువు సమీపంలోని శ్మశాన వాటిక ఆనుకుని రహదారి ఉంది. రహదారి సమీపంలో నివాసం ఉంటున్న కాలనీవాసులు చెత్తను రహదారిపై వేస్తున్నారు. దీంతో జగనన్నకాలనీ వాసులు, తిరుమాలి గ్రామస్తులు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే తగినచర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



రహదారి ఆనుకుని ఉన్న చెత్త

## స్టడీ మెటీరియల్ పంపిణీ



విద్యార్థులకు మెటీరియల్ అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

**గోకవరం:** చైల్డ్‌హుడ్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 132 మంది విద్యార్థులకు బుధవారం ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేశారు. ఫౌండేషన్ చైర్మన్ గంగిశెట్టి బాలకోటేశ్వరరావు మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలకు మెటీరియల్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. తాము ఇదే పాఠశాలలో 1986–87 సంవత్సరంలో చదువుకున్నామని, ప్రెసిడెంట్ గండి భవాని, సెక్రటరీ కేతమోలు శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ కోండ్రపు శ్రీనివాసరావు, స్కూల్ చైర్మన్ రత్నాజీ, హెచ్‌ఎం పీఎస్ఎన్ రెడ్డి, సీఎఫ్ సభ్యులు ఉన్నారు.

# తుని మున్సిపాలిటీ బడ్జెట్ రూ.19.21 కోట్లు

చర్చించి ఆమోదించిన మున్సిపల్ కౌన్సిల్



మున్సిపల్ చైర్‌పర్సన్ సుధారాణి



సమావేశానికి హాజరైన కౌన్సిలర్లు

**తుని:** పురపాలక సంఘం 2025–26కు సంబంధించి బడ్జెట్‌ను రూ.19.21 కోట్లకు కౌన్సిల్ ఆమోదించారు. బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఏలూరి సుధారాణి అధ్యక్షతన కౌన్సిల్ ప్రత్యేక సమావేశం జరిగింది. మున్సిపల్ కమిషనర్ బడ్జెట్‌ను కౌన్సిల్ సమావేశంలో ప్రవేశ పెట్టారు. 2024–25కు సంబంధించి సవరించిన బడ్జెట్ ప్రకారం ప్రారంభ నిల్వతో కలిపి ఆదాయం రూ.17.07 కోట్లుగా చూపించారు. 2025–26కు సంబంధించి ప్రారంభ నిల్వ రూ.2.47 కోట్లతో కలిపి వివిధ శాఖల ద్వారా ఆదాయం, ప్రభుత్వ గ్రాంటులు కలిపి రూ.19.21 కోట్లుగా చూపించారు. ఉద్యోగుల జీత భత్యాలు, నిర్వహణకు సంబంధించి వ్యయం పోగా ముగింపు నిల్వ రూ.58.04 లక్షలుగా చూపించారు. ఇందులో నీటి సరఫరాకు 23 శాతం, కాలవలకు 15 శాతం, రోడ్లకు 22 శాతం, వీధి దీపాలకు 12 శాతం, వినోద సౌకర్యాలకు 8 శాతం, మార్కెట్లు, సామాజిక భవనాలకు 20 శాతం చొప్పున నిధులు కేటాయించారు. మురికివాడలకు 40 శాతం, షెడ్యూల్ కులాలకు 15 శాతం, షెడ్యూల్ తెగలకు 7.5 శాతం, స్త్రీ, శిశు సంక్షేమానికి 5 శాతం, విభిన్న ప్రతిభా వంతులకు 3 శాతం చొప్పున నిధులు కేటాయించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సుధారాణి, కౌన్సిలర్లు బడ్జెట్‌పై చర్చించి ఆమోదించారు. అవుట్ సోర్సింగ్ కార్మికులపై చర్చ పురపాలక సంఘంలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికులకు సంబంధించి 14వ వార్డు కౌన్సిలర్ షేక్ ఖ్వాజా అడిగిన ప్రశ్నలతో వాడీవేడి మారింది. పురపాలక సంఘంలో 54 మంది పర్మినెంట్, 65 మంది అవుట్ సోర్సింగ్ కార్మికులతో కలిపి 99 మంది ఉన్నారని కమిషనర్ వెంకట్రావు తెలిపారు. ఇందులో నలుగురిని ఉద్యోగాల నుంచి తొలగించారని, ఏకారణంతో చేశారని ఖ్వాజా ప్రశ్నించారు. అవుట్ సోర్సింగ్‌కు సర్వీస్ రూల్స్ వర్తించవని కమిషనర్ చెప్పారు. దీంతో కౌన్సిలర్లు లిఖిత పూర్వకంగా తెలియ పరచాలని కోరారు. విధుల నుంచి తొలగించిన నలుగురిలో అమీర్ ఇటీవల చనిపోయారని, అతని భార్యకు పోస్ట్ ఇవ్వాలని కలెక్టర్‌కు నివేదిక పంపినట్టు కమిషనర్ తెలిపారు. నిలిపివేసిన అవుట్ సోర్సింగ్ కార్మికుల విషయంలో పునరాలోచించాలని సభ్యులు కోరారు. రామకృష్ణా కాలనీ నకిలి పట్టాతో తన స్థలంలో ఇంటి నిర్మాణం చేస్తున్నారని 24వ వార్డు కౌన్సిలర్ పులి సత్తిబాబు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. 23వ వార్డులో అనుమతులు లేకుండా కమ్యూనిటీ హాలు నిర్మిస్తున్నారని కౌన్సిలర్ కత్రి శ్రీదేవి తెలిపారు. ఈ రెండు అంశాలపైన విచారణకు ఆదేశిస్తామని కమిషనర్ వెంకట్రావు తెలిపారు. కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా వేంకటేశ్వరునికి పంచహారతులు



ప్రసన్న వేంకటేశ్వరస్వామికి సామూహిక పంచహారతులు ఇస్తున్న భక్తులు.

**తుని రూరల్:** ఎస్.అన్నవరంలో కొలువై ఉన్న శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామి, అమ్మవార్లకు సామూహిక పంచహారతుల సేవ వైభవంగా నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం అర్చకుల మంత్రోచ్ఛరణల మధ్య భక్తులు స్వయంగా పంచహారతులు ఇచ్చారు. సాంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని హారతులు ఇవ్వడంతో ఆలయంలో శోభాయమానంగా వెలుగొందింది. అనంతరం స్వామి, అమ్మవార్లను దర్శించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పంచహారతలు, గోపూజ కార్యక్రమాలు నిర్వహించారు.

**రేపు ఉత్తర ద్వార దర్శనం**

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురష్కరించుకుని ఆలయంలో స్వామివారి దర్శించేందుకు ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేసినట్టు ఆలయ ధర్మకర్తలు తెలిపారు. ఆయం ఐదు గంటల నుంచి దర్శనాలకు అనుమతిస్తామన్నారు. ఇందుకు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా టి.తిమ్మాపురంలో శివారు విష్ణుపురంలో మహావిష్ణు దర్శనానికి ఉత్తర ద్వార దర్శనాలు ఏర్పాటు చేసినట్టు వ్యవస్థాపక ధర్మకర్త పోల్నాటి శేషగిరిరావు తెలిపారు.

## నువ్వుల విత్తనాల పంపిణీ



ములగపూడిలో రైతులకు నువ్వుల విత్తనాలు పంపిణీ చేసిన స్వరాజ్య అభ్యుదయ సేవాసమితి ప్రతినిధులు

**రౌతులపూడి:** నాబార్డు సహకారంతో టీడీఎఫ్ మాతోట కార్యక్రమంలో భాగంగా ములగపూడిలో రైతులకు బుధవారం నువ్వుల విత్తనాలు పంపిణీ చేశారు. స్వరాజ్య అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతులకు నువ్వు పంటలు వల్ల కలిగే లాభాలు, ఆవశ్యకత గురించి రైతులకు వివరించారు. టీడీఎఫ్ మాతోట కార్యక్రమం పందిరి మామిడి కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా రౌతులపూడి, కోటనందూరు మండలాల్లోని 500 మంది రైతులకు ఈ విత్తనాలు పంపిణీ చేపని స్వరాజ్య అభ్యుదయ సేవా సమితి సీఈఓ యాళ్ల పద్మలత అన్నారు. రైతులంతా నువ్వుల పంటలను చేపట్టడం ద్వారా మంచి ఫలితాలుంటాయన నాబార్డు డీడీఎం డా.సోము నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రెడ్డి ఈశ్వరరావు, వ్యవసాయ సిబ్బంది పలువురు రైతులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం



ప్రత్తిపాడు హైస్కూల్‌లో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

**ప్రత్తిపాడు:** మానసిక ఉల్లాసానికి, దేహ దారుఢ్యానికి క్రీడలు దోహదపడతాయని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సీఐ బి.సూర్యఅప్పారావు ఆధ్వర్యంలో బుధవారం పోలీసుశాఖ క్రీడా పోటీలను నిర్వహించింది. ఈ పోటీలను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, ఎస్సై ఎం.లక్ష్మీకాంతం, సాగర్ ప్రాజెక్టు ఆయకట్టు చైర్మన్ ఇళ్ల అప్పారావు, మాజీ వైస్ ఎంపీపీ బొల్లు కొండబాబు, మీసాల రాజు, కొమ్ముల కన్నబాబు, యర్రాబత్తుల గోవిందునాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీల్లో ప్రత్తిపాడు, ఏలూరు, గజ్జనపూడి, టి.రాయవరం, రాచపల్లి, ధర్మవరం గ్రామాల జట్లు పాల్గొన్నాయి.

## భూసార లోపాలను సవరిస్తే సత్ఫలితాలు





కొత్తవెలంపేటలో రైతులకు సూచనలు ఇస్తున్న ఏడీఏ సుంకర బుల్లిబాబు



గెద్దనాపల్లిలో నారుమళ్లను పరిశీలిస్తున్న అధికారులు



గంగవరంలో అపరాల పంటలను పరిశీలించి రైతులకు సూచనలిస్తున్న ఏఓ రెడ్డి ఈశ్వరావు

**తుని రూరల్:** చౌడు భూముల్లో భూసార లోపాలను సవరించి సాగు చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని వ్యవసాయ సహాయ సంచాలకులు సుంకర బుల్లిబాబు అన్నారు. లోవకొత్తూరు శివారు కొత్త వెలంపేట గ్రామంలో ఏఓ బి.అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏడీఏ బుల్లిబాబు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో చౌడు భూములు ఉన్నాయని, అధిక దిగుబడి సాధించాలంటే భూసారాన్ని పెంచుకోవాలన్నారు. భూసార పరీక్షల ద్వారా లోపాలను గుర్తించి సవరించి, సాగు చేయాలన్నారు. రబీ సాగులో పంటలను ఆశించే తెగుళ్లు, పురుగుల నివారణకు రైతులు యాజమాన్య పద్ధతులు అవలంబించాలన్నారు. ఏఈఓ పి.జగ్గ అప్పారావు, వీఏఏ గాయత్రి, రైతులు పాల్గొన్నారు.

**పంటల దిగుబడికే..**

**కిర్లంపూడి:** రైతులు పండిస్తున్న పంటల దిగుబడిని పెంచేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమం ఉపయోగపడుతుందని ఏడీఏ ఎస్ దైవకుమార్ అన్నారు. మండల వ్యవసాయశాఖ అధికారి జోకా అమృత ఆధ్వర్యంలో భూపాలపట్నం, గెద్దనాపల్లి గ్రామాల్లో బుధవారం రైతులకు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. తొలిత రైతులతో కలిసి వరి నారుమడులను పరిశీలించారు. రైతులు విధిగా క్రాప్ ఇన్సూరెన్స్, పంట నమోదు చేయించుకోవాలని కోరారు. వీఏఏలు గణేష్, రామలక్ష్మి, వెటర్నరీ అసిస్టెంట్ మురళీ ఉన్నారు.

**అపరాల సాగులో జాగ్రత్తలు పాటించండి**

**రౌతులపూడి:** ప్రస్తుత రబీలో రైతులు చేపట్టిన అపరాల సాగులో పలు జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయాధికారి రెడ్డి ఈశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని గంగవరంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. గ్రామంలో రైతులు చేపట్టిన అపరాల పంటలను స్థానిక వ్యవసాయ సిబ్బందితో కలసి పరిశీలించారు. అనంతరం స్థానిక రైతు సేవా కేంద్రమువద్ద రైతులతో సమావేశమై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు సాగు చేస్తున్న అపరాల పంటలపై తీసుకోవలసిన జాగ్రత్తలు, ఎరువుల వాడకం గురించి రైతులకు వివరించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**ప్రత్తిపాడు:** ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో నియోజకవర్గంలోని 11 మంది లబ్ధిదారులకు రూ.11.46 లక్షల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జిలతోపాటు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## రాజవరం మాజీ సర్పంచ్ నాగరాజు మృతి

**రౌతులపూడి:** కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ రాజవరం మాజీ సర్పంచ్ పిట్ల నాగరాజు(78) బుధవారం మృతి చెందారు. ఈయన 2001 నుంచి 2005 వరకు గ్రామ సర్పంచ్‌గా పదవిని అలంకరించారు. ఆయన మృతి గ్రామానికి కుటుంబనికి తీరని లోటని పలువురు పేర్కొన్నారు.


## సీజనల్ వ్యాధులతో అప్రమత్తం

**కొత్తపల్లి:** ప్రతి ఒక్కరికి సీజనల్ వ్యాధులపై అవగాహన అవసరమని పీహెచ్‌సీ వైద్యాధికారి సౌజన్య అన్నారు. మండలంలోని రమణక్కపేటలో సీజనల్ వ్యాధులపై బుధవారం అవగాహన కల్పించారు.

### మండల అధికారుల నంబర్లు

| | |
|---|---|
| **ఏలేశ్వరం:** | |
| తహసీల్దార్ | - 98499 03921 |
| ఎండీపీఓ కార్యాలయం | - 98493 36599 |
| ఎంఈఓ | - 94942 10420 |
| ఏపీఓ | - 70939 98217 |
| ఏపీఎం | - 73373 16825 |
| ఎస్సై | - 94409 04835 |
| మండల వైద్యాధికారి | - 99662 06287 |
| నగర పంచాయతీ కమిషనర్ | - 96520 65430 |
| మండల వ్యవసాయాధికారి | - 83310 56609 |
| ఫారెస్టు రేంజర్ | - 94403 28540 |
| **కిర్లంపూడి:** | |
| తహసీల్దార్ | - 98499 03886 |
| ఎంపీడీఓ | - 91009 70617 |
| ఎంఈఓ | - 90009 12335 |
| ఎంఈఓ-2 | - 98487 43433 |
| ఏపీఓ | - 83744 46309 |
| ఏపీఎం | - 96523 04151 |
| ఎస్సై | - 94409 04834 |
| కిర్లంపూడి వైద్యాధికారి | - 77024 41029 |
| వీరవరం వైద్యాధికారి | - 89193 43269 |
| గెద్దనాపల్లి వైద్యాధికారి | - 81066 28018 |
| మండల వ్యవసాయాధికారి | - 83310 56601 |
| కిర్లంపూడి పశువైద్యాధికారి | - 89580 44698 |
| భూపాలపట్నం పశువైద్యాధికారి | - 95429 08025 |
| వీరవరం పశువైద్యాధికారి | - 89789 41840 |
| హౌసింగ్ ఏఈ | - 70939 30461 |
| ఇంజినీరింగ్ అధికారి | - 97014 77778 |

## ముక్కోటి ఏకాదశికి ప్రత్యేక ఏర్పాట్లు



దానవాయిపేట వేంకటేశ్వరస్వామి

**తొండంగి:** దానవాయిపేట బీచ్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ నిర్వాహకుడు మడదా ప్రభాకర రావు తెలిపారు. శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయంలో భక్తులకు ఉత్తర ద్వారా దర్శనం కల్పిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వేంకటేశ్వరస్వామి, భూదేవి, శ్రీదేవి అమ్మవార్ల మూలవిరాట్‌లకు, ఉత్సవమూర్తులకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు జరుగుతాయన్నారు. భక్తులకు ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

## రేపు జాబ్ మేళా

**జగ్గంపేట:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు జిల్లా ఉపాధి సంస్థ అధికారి శ్రీనివాస్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎం.కొండలరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాకు ప్రముఖ కంపెనీలు హాజరవుతాయని, కనీస అర్హత ఇంటర్, ఎదైనా డిగ్రీ, డిప్లమో, బీఎస్సీ, కెమిస్ట్రీ పూర్తిచేసి 19 నుంచి 35 సంవత్సరాల లోపు వయస్సు గల అభ్యర్థులు అర్హులన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యేవారు పూర్తి వివరాలతో రిజిస్టర్ అయ్యి సదరు జాబ్ మేళాకు అన్ని సర్టిఫికెట్లు, జిరాక్స్ కాపీలతో రావాలన్నారు. ఉదయం గం. 10 లకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్దకు రావాలని, మరిన్ని వివరాలకు 8688977277, 8247788247 నంబర్లకు సంప్రదించాలన్నారు.

## మల్లిశాలలో సంక్రాంతి సంబరాలు



సంక్రాంతి సంబరాల్లో చిన్నారులు, గ్రామస్తులు

**జగ్గంపేట:** మల్లిశాలలో సంక్రాంతి సంబరాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి లక్ష్మికి స్వాగతం పలుకుతూ జ్యోతి ప్రజ్వలన, భోగి మంటలు వేసి చిన్నారులతో భోగి దండలు వేయించడం, రంగవల్లుల మధ్య తీర్చిదిద్దిన గొబ్బెమ్మల మధ్య పిల్లల కోలాటం, చిన్నారులకు భోగి పండ్లు వేయడం, తదితర కార్యక్రమాలు ఆకట్టుకునేలా సాగాయి. స్థానిక అంగన్‌వాడీ కేంద్రం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో సీడీపీఓ పూర్ణిమ, సర్పంచ్ నూక రత్నం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయికి ప్యానల్స్ ఫర్ క్రాప్ సైన్స్ ప్రాజెక్ట్



విజయవాడలో ప్రథమస్థానంలో నిలిచిన బలరామ్‌శివకు బహుమతి అందజేస్తున్న ప్రముఖులు

- సౌరశక్తితో వ్యవసాయ పంటల వృద్ధి కోసం రూపకల్పన



బలరామ్‌శివ రూపొందించిన సోలార్ ప్యానల్స్ ఫర్ క్రాప్ ప్రాజెక్టు

**తొండంగి:** వ్యవసాయంలో రైతన్నకు తక్కువ కాలంలో అధిక దిగుబడి నిచ్చి, అధిక ధర కల్పించడమే లక్ష్యంగా బెండపూడి జిల్లా పరిషత్ హైస్కూల్ పదో తరగతి విద్యార్థి కంచి బలరాంశివ ప్యానల్స్ ఫర్ క్రాప్ సైన్స్ ప్రాజెక్టు రూపొందించాడు. ఈ ప్రాజెక్టు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందని ఆపాఠశాల హెచ్.ఎం.నాగం కృష్ణమూర్తి తెలిపారు. విజయవాడలో రెండు రోజుల పాటు నిర్వహించిన రాష్ట్ర విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2024–25లో బెండపూడి జెడ్పీ హైస్కూలు విద్యార్థ/ కంచి బలరాంశివ సోలార్ ప్యానల్స్ ఫర్ క్రాప్ ప్రాజెక్టును ప్రదర్శించగా ప్రథమ స్థానంలో నిలిచిందనన్నారు. అదేవిధంగా గ్రూప్ విభాగంలో డి.హరిష్, పి.తేజ్‌వర్దన్ రూపొందించిన అబ్‌స్టాకిల్ డిటెక్షన్ కార్ ఫర్ ఆర్మీ ప్రాజెక్టు కూడా రాష్ట్రస్థాయి పదర్శనలో గుర్తింపు పొందిందన్నారు. ఈ ప్రాజెక్టును ఈ నెల 20 వతేదీ నుంచి 24వ తేదీ వరకూ పుదుచ్చేరిలో జరిగే దక్షిణ భారత దేశ విద్యావైజ్ఞానిక ప్రదర్శనలో ప్రదర్శించనున్నట్టు ఆయన వివరించారు. విద్యార్థులను, ఈ ప్రాజెక్టును మార్గదర్శకత్వం, పర్యవేక్షించి సహకరించిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు కొత్ర సత్యశ్రీను పలువురు అభినందించారు.

## భక్తులకు రుచికరమైన భోజనం

**అన్నవరం:** సత్యదేవుని ఆలయానికి విచ్చేసే భక్తులకు అన్నదాన పథకంలో రుచికమైన భోజనం అందించాలని దేవస్థానం ఈఓ వీర్ల సుబ్బారావు అధికారులను ఆదేశించారు. స్వామివారి నిత్యాన్నదాన పథకాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అహార పదార్థాల నాణ్యతపై అక్కడ భోజనాలు చేస్తున్న భక్తులను అడిగి తెలుసుకున్నారు. అలాగే దేవస్థానంలో అన్ని చోట్ల పెద్ద అక్షరాలతో వివిధ విభాగాలకు మార్గాలను సూచించే సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. తరువాత అన్నదానం స్టోర్స్, కిచెన్‌లను కూడా ఈఓ పరిశీలించారు. ఆయన వెంట పీఆర్వో కృష్ణారావు, ఏఈఓలు జగ్గారావు, శ్రీనివాస్, ఈఈలు రామకృష్ణ, నూకరత్నం, ఎలక్ట్రికల్ డీఈ సత్యనారాయణ తదితరులున్నారు.